క్లుప్తంగా

తహసీల్దార్ శాస్త్రికి సన్మానం


తహసీల్దార్ శాస్త్రిని సన్మానిస్తున్న పలువురు నాయకులు

నక్కపల్లి: స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన నక్కపల్లి తహసీల్దార్ సుబ్రహ్మణ్య శాస్త్రిని గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ దుశ్శాలువ, బుద్ధుని విగ్రహాన్ని కానుకగా ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈవోపీఆర్‌డీ వెంకటనారాయణ, డీటీలు అశోక్, నీరజ, ఆర్‌ఐలు ప్రసాద్, ఎంఈవో డీవీడీ ప్రసాద్, ఎంపీటీసీలు కొల్నాటి బుజ్జి, స్కూల్ కమిటీ చైర్మన్ కర్రిపద్మ, వీఆర్వోలు కామరాజు, శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముని ఆశయం నెరవేర్చాలి


రాజుపేట ఎంపీయూపీ స్కూల్లో మహాత్ముని విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచ్

కోటవురట్ల: జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధనకు విద్యార్థులు కృషి చేయాలని సర్పంచ్ బొడ్డేటి వెంకటరమణ అన్నారు. రాజుపేట ఎంపీయూపీ స్కూల్లో మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణ గురువారం చేశారు. సర్పంచ్ వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో వివాదాలకు దూరంగా ఉంటూ బాగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం షేక్ ఖాలీషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా బాబా ఆలయ వార్షికోత్సవం


బాబాను దర్శించుకుంటున్న భక్తులు

ఎస్.రాయవరం: రేవుపోలవరం తీరంలో కొలువుదీరిన శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఆలయం నిర్మించినప్పటి నుంచి ప్రతి ఏడాది కనులపండువగా వార్షికోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది సుమారు 5 వేల మందికి అన్న సమారాధన చేశారు. రేవుపోలవరం, కొత్తరేవుపోలవరం గ్రామాలతో పాటు గుడివాడ, గుర్రాజుపేట, కొరుప్రోలు, బంగారమ్మపాలెం, పెదఉప్పలం, చినఉప్పలం ప్రాంతీయులు పాల్గొన్ని బాబా తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నిర్వహణ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఎస్‌బీఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలి


ఉపకార వేతనాల నగదు అందజేస్తున్న అరబుపాలెం సర్పంచ్ శ్రీనివాసరావు

మునగపాక: ఎస్‌బీఐ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అరబుపాలెం సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు కోరారు. మండలంలోని అరబుపాలెంలో గురువారం ఎస్‌బీఐ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు రూ.5 వేల వంతున ఉపకార వేతనం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ కృష్ణారావు, సచివాలయ కన్వీనర్ కూర్మారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ


పేదలకు దుప్పట్లు అందజేస్తున్న సంఘం సభ్యులు

రాంబిల్లి: దిమిలిలో గౌరీ సేవా సంఘం సభ్యులు పేదలకు దుప్పట్లు అందజేశారు. పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సంఘం ప్రారంభించినట్లు ప్రతినిధి కోట నాగేశ్వరరావు తెలిపారు. శిగిరెడ్డి ప్రసాద్, డబ్బీరు కామేశ్వరరావు, కర్రి కృష్ణమూర్తి, గల్లా నూకినాయుడు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు

- కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం
- వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు


నక్కపల్లి వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న వీసం

నక్కపల్లి: మండలంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం వాడవాడలా ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఈవోపీఆర్‌డీ వెంకట నారాయణ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ శిరీష, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏవో ఉమాప్రసాద్, పంచాయతీ కార్యాలయం వద్ద ఈవోపీఆర్‌డీ వెంకటనారాయణ, కేజీబీవీ పాఠశాల వద్ద ప్రత్యేకాధికారి త్రివేణి, పలు జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎంలు రాణిలలిత, పుష్యరాగం నూకరాజు, శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు. విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, మండల విద్యాశాఖాధికారి డీవీడీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం నక్కపల్లిలో వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. పతాకావిష్కరణ చేసిన అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన తర్వాత సర్వసత్తాక రాజ్యంగా భారతదేశం అవతరించిందన్నారు. మహనీయుల ఆశయాలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. పార్టీలు, వర్గాలు ముఖ్యం కాదని ప్రభుత్వ పథకాలు పొందాలంటే అర్హతే ప్రామాణికమని చాటి చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీసం నానాజీ, సర్పంచ్ నేతల రత్నకుమారి, ఎంపిటీసీలు గంటా తిరుపతిరావు, కొల్నాటి బుజ్జి, ఉప సర్పంచ్ వీసం రాజు, సచివాలయ కన్వీనర్లు అల్లాడ కొండ, బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో..

పాయకరావుపేట: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల రెవెన్యూ కార్యాలయం వద్ద, మండల పరిషత్ ఆవరణలోను ఎంపీపీ ఇసరపు పార్వతీ, జెడ్పీటీసీ లంక సూరిబాబు జెండాను ఆవిష్కరించారు. శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల్లో ఎన్‌సీసీ క్యాడెట్లు గౌరవ వందనం స్వీకరించారు. పెంటకోట గ్రామంలో ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో సర్పంచ్‌లు, ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు.


ఎంపీడీవో కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న అధికారులు


మల్లవరం ఎలిమెంటరీ పాఠశాలలో జెండా వందన దృశ్యం

ప్రభుత్వ కార్యాలయాల్లో..

కోటవురట్ల: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జానకమ్మ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ నరసింహమూర్తి, పెన్షనర్స్ భవనంలో పెన్షనర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమాల్లో పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు నివాళి

పాయకరావుపేట : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో పెంటకోట గ్రామంలో గల నవభారత నిర్మాత డాక్టర్ బాబా సాహేబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళిలర్పించారు. న్యాయవాది బి.అంబేడ్కర్ హాజరై రాజ్యాంగం గొప్పతనాన్ని గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేపల నాగమణి, జల్లు సత్యనారాయణ, దాడిశెట్టి రవి, భీమనాధుల జమీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరంలో..

ఎస్.రాయవరం: గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్యామ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. అలాగే ఎస్.రాయవరం, దార్లపూడి, పి.ధర్మవరం, కొరుప్రోలు, సర్వసిద్ధి ఎంపీయూపీ తదితర పాఠశాల్లో విద్యార్థుల విన్యాసాలు అబ్బుర పరచాయి.

సచివాలయ ఉద్యోగికి..

ఎస్.రాయవరం: మండలంలోని కొరుప్రోలు సచివాలయంలో గ్రామ మత్స్య సహాయకుడిగా పని చేస్తున్న ఆబోతు రమణ కలెక్టర్ రవిపటాన్‌శెట్టి చేతుల మీదుగా మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు.

మునగపాకలో..

మునగపాక: మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో రవికుమార్, రెవెన్యూ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి తహసీల్దార్ నవీన్‌కుమార్, పోలీసుస్టేషన్ వద్ద ఎస్‌ఐ మహమ్మద్ ఆలీ షరీఫ్ పతాకావిష్కరణ చేశారు. ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు, పార్టీ అధికార ప్రతినిధి ఆడారి కాశీబాబు, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, బోడకుర్తి గణేష్, మొల్లేటి కృష్ణవేణి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మునగపాక పీహెచ్‌సీ వైద్యాధికారి అనీల్‌కుమార్ అనకాపల్లిలో జిల్లా కలెక్టర్ రవి పటాన్‌శెట్టి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.


తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సూరిబాబు

యలమంచిలిలో..

యలమంచిలి : గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం యలమంచిలిలో ఘనంగా జరిగాయి. యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి జాతీయ పతాకావిష్కరణ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరావు, అర్రెపు గుప్త తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రసాదరావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఎంపీపీ బోదెపు గోవింద్, పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్య దొర తదితరులు పాల్గొన్నారు. యలమంచిలి పట్టణ రూరల్, సర్కిల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సీఐ షేక్ గఫూర్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్సైలు పాపినాయుడు, సన్నిబాబు, సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు. మండలంలో ఏటికొప్పాక గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి రాము ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సచివాలయాల్లో పతాకావిష్కరణ చేశారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ముచ్చన్నెల రెపరెపలు


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ జానకమ్మ


అచ్యుతాపురం పోలీస్‌స్టేషన్ వద్ద రక్తదానం చేస్తున్న పోలీస్ సిబ్బంది


పతాకావిష్కరణ చేస్తున్న వైస్ ఎంపీపీ కొట్టాపు లక్ష్మి వడ్డికాసులు

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మల్లవరం, నరేంద్రపురం పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో మల్లవరం సర్పంచ్ పిన్నమరాజు వాసు, ఎంపీటీసీ రావి నాగలక్ష్మి, స్కూల్ కమిటీ చైర్మన్ నానాజీ తదితరులు పాల్గొన్నారు. పూడిమడకలో తుఫాన్ షెల్టర్ వద్ద వివేకానంద వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మేరుగు నూకరాజు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ప్రశాంతి విద్యా సంస్థల ప్రాంగణంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు చేతుల మీదుగా జెండా వందనం జరిగింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ధర్మిరెడ్డి అప్పలనాయుడు చేతుల మీదుగా జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

రాంబిల్లిలో..

రాంబిల్లి: రాంబిల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద వైస్ ఎంపీపీ కొటాపు లక్ష్మివడ్డికాసులు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పి. భాగ్యవతి పతాకావిష్కరణ చేశారు. పలు పాఠశాలల్లోనూ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదానం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండల పోలీస్ స్టేషన్ వద్ద గురువారం ఉదయం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 43 మంది రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా సీఐ మురళీరావు మాట్లాడుతూ రక్తదానం చేయడం మంచి లక్షణమన్నారు. అంతకు ముందు స్టేషన్ ముందు సీఐ మురళీరావు జెండా వందనం చేశారు. ఎస్‌ఐ సన్యాసినాయుడు, ఏఎస్‌ఐ అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న అతిథులు


ఎస్.రాయవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద..


మున్సిపల్ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి


పట్టణ పోలీస్‌స్టేషన్ వద్ద పతాకావిష్కరణ చేస్తున్న సీఐ షేక్ గఫూర్

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి


ఉన్నత పాఠశాలలో సరస్వతీదేవికి పూజలు చేస్తున్న దృశ్యం

నక్కపల్లి: మండలంలోనిపలు పాఠశాలల్లో శ్రీపంచమి (వసంత పంచమి) వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని సరస్వతీ దేవి విగ్రహం వద్ద ఉపమాక ఆలయ అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఎన్వీఎస్ ఆచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. సరస్వతీదేవి జననం సమస్త మానవాళికి వరం అన్నారు. ఈ సంవత్సరం విద్యార్థులంతా మంచి ఫలితాలు సాధించాలని పూజలు నిర్వహించారు. పాఠశాల కమిటీ చైర్మన్ కర్రిపద్మ, హెచ్‌ఎం రాణిలలిత, ఉపాధ్యాయులు టీవీ రమణ, సత్యవతి, సుందరరావు, కుందూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్లలో..

కోటవురట్ల: వసంత పంచమిని భక్తి శ్రద్ధలతో జరిపారు. ఈ సందర్భంగా చదువులతల్లి సరస్వతీదేవి ఆలయాల్లో విశేష పూజలతో పాటు చిన్నారులతో అక్షరాలు దిద్దించి విద్యాబుద్ధులు ఇవ్వాలని ఆశీర్వదించారు. కె.వెంకటాపురంలోని రఘురాం ఇంగ్లీషు మీడియం స్కూల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రోక్తంగా హోమం చేసి అక్షరాభ్యాసాలు చేశారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో..

యలమంచిలి : గురువారం యలమంచిలి పట్టణం ధర్మవరం కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో దేవ పరివార్ సమక్షంలో వసంత పంచమి సర్వసతీదేవి హోమం విద్యార్థులతో నిర్వహించారు. సుమారు 2 వందల మంది విద్యార్థులు ఈ పూజల్లో పాల్గొని హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో కోటి పంతులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బాలికలకు సైకిళ్ల పంపిణీ

యలమంచిలి : ఇప్పటి వరకు కేవలం ధార్మిక కార్యక్రమాలకే పరిమితమైన దేవదాయశాఖ సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. తొలిసారిగా ఆ శాఖ నిధులతో కొనుగోలు చేసిన సైకిళ్లను గురువారం రిపబ్లిక్‌డే సందర్భంగా పాఠశాల బాలికలకు పంపిణీ చేశారు. స్థానిక గుర్రప్ప కల్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోదెపు గోవింద్ బాలికలకు సైకిళ్లు అందజేశారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 30 మంది విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు అందజేశారు. కార్యక్రమంలో దేవదాయశాఖ వీవో టి. సాంబశివరావు, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరావు, అర్రెపు గుప్తా, మాజీ ఎంపీపీ బొద్దపు యర్రయ్యదొర, పాఠశాల హెచ్‌ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీమహాలక్ష్మి ఆలయ నిర్మాణానికి యాగం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని ఎం.జగన్నాథపురం గ్రామంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి గురువారం యాగం నిర్వహించారు. అమ్మవారి విగ్రహం, చిత్రపటాలను పక్కనే ఉన్న ఒక పాకలో ప్రతిష్ఠించారు. యాగంలో సర్పంచ్ కొరెడ్ల బుల్లెమ్మ, భీముని అంకునాయుడు, భీముని నాగేశ్వరరావు, కర్రి చినబ్బాయి, పైలా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సేవా వికాస్ సంస్థ సేవలు అభినందనీయం

మునగపాక: విద్యాభివృద్ధికి సేవా వికాస్ సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని తోటాడ హైస్కూల్ హెచ్‌ఎం కుమార్ అన్నారు. సిరసపల్లికి చెందిన సేవా వికాస్ సంస్థ పదిపూర్తి చేసి ఇంటర్, డిప్లొమా, డిగ్రీ చదువుతూ మెరిట్ మార్కులు సాధిస్తున్న 12 మంది విద్యార్థులకు నెలకు రూ. 500 వంతున 10 నెలల పాటు ఉపకార వేతనాలు అందించే కార్యక్రమం గురువారం తోటాడ హైస్కూల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో రాణించే విద్యార్థులను ప్రోత్సహించేందుకు సేవా వికాస్ సంస్థ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలన్నారు. సంస్థ ప్రతినిధులు, సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, పీఎంసీ చైర్మన్ భాస్కరరావు, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత దొడ్డి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మునగపాక: ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని టి.సిరసపల్లి సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి నాగప్పారావు కోరారు. గురువారం సిరసపల్లి శివారు రామారాయుడుపేట చెరువులో ఉపాధిహామీ పథకం పనులను ఆయన ప్రారంభించారు. పథకం వల్ల గ్రామాల్లో అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. పని చేసే కూలీలకు సకాలంలో వేతనాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.


సిరసపల్లిలో ఉపాధి పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ ధనలక్ష్మి నాగప్పారావు

ఇన్‌చార్జి తహసీల్దార్‌గా వినయ్‌కుమార్

మునగపాక: మునగపాక మండల ఇన్‌చార్జి తహసీల్దార్‌గా వినయ్‌కుమార్ నియమితులయ్యారు. మునగపాక తహసీల్దార్‌గా పనిచేసిన కె.బాబ్జీ విజయనగరం జిల్లా సెట్విస్ సీఈవోగా పదోన్నతిపై వెళ్లిన విషయం తెలిసిందే. దీంతో మునగపాక రెవెన్యూ కార్యాలయంలో డీటీగా సేవలందిస్తున్న వినయ్‌కుమార్‌కు ఇన్‌చార్జి తహసీల్దార్ బాధ్యతలు అప్పగించారు. గురువారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము ఆయనకు అభినందనలు తెలిపారు.


ఇన్‌చార్జి తహసీల్దార్ వినయ్‌ను అభినందిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

ప్రతిభామూర్తులకు ఉత్తమ అవార్డులు

నక్కపల్లి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించిన పలువురు అధికారులు అవార్డులు అందుకున్నారు. అందులో భాగంగానక్కపల్లి ఎంపీడీవో సీతారామరాజు గురువారం కలెక్టర్ రవిపటాన్‌శెట్టి చేతుల మీదుగా అనకాపల్లి కలెక్టరేట్‌లో అవార్డు అందుకున్నారు.

ఉత్తమ ఉద్యోగులకు..

పాయకరావుపేట: పట్టణంలో గల స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్‌ఐ ఎం.రామేశ్వరరావు, పాయకరావుపేట మేజరు పంచాయితీ కార్యదర్శి జె.చంద్రశేఖర్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ రామకృష్ణకు..

నక్కపల్లి: అడ్డరోడ్డు, పాయకరావుపేట పోలీస్ సర్కిల్ పరిధిలో ఇంటెలిజెన్స్‌హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న రామకృష్ణ కలెక్టర్ రవిపటాన్‌శెట్టి, జిల్లా ఎస్పీ గౌతమి శాలి చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు.

సీఐ షేక్‌గఫూర్‌కు ప్రశంసాపత్రం

యలమంచిలి : విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు గాను యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ గఫూర్ గురువారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. పట్టణ, రూరల్ స్టేషన్ ఎస్సైలు పాపినాయుడు, సన్నిబాబు ఆయనను అభినందించారు.


ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్‌ఈబీ ఎస్‌ఐ రామేశ్వరరావు

ఉత్తమ ఎంపీడీవోగా కొండలరావు

రాంబిల్లి: కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి చేతుల మీదుగా గురువారం ఎంపీడీవో కొండలరావు మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు.

సీఐ, ఎస్‌ఐలకు పురస్కారాలు

పాయకరావుపేట/నక్కపల్లి : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పాయకరావుపేట నియోజకవర్గంలో ఇద్దరు పోలీసు అధికారులకు ప్రతిభా పురస్కారాలు లభించాయి. పాయకరావుపేట సీఐ అప్పలరాజు, నక్కపల్లి ఎస్‌ఐ శిరీషలకు కలెక్టర్ రవి పఠాన్ శెట్టి, ఎస్పీ గౌతమీ సాలి చేతుల మీదుగా పురస్కారం, ప్రశంసాపత్రాలు అందజేశారు.


పురస్కారం అందుకుంటున్న రామకృష్ణ


కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న సీతారామరాజు


ప్రసంసాపత్రం అందుకుంటున్న యలమంచిలి సీఐ షేక్ గఫూర్